


# జరిగినది జరుగబోయే దానిని గూర్చి చెప్పినప్పుడు!

అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

# రేపు ఏమి

జరుగుతుందో మీరు ఎప్పుడైనా తెలుసుకోవాలనుకున్నారా?

నేటి ఆత్రుత ప్రపంచంలో, దాదాపు ప్రతి ఒక్కరూ భవిష్యత్తును తెలుసుకోవాలనుకుంటున్నారు, అందువల్ల వారు రాబోయే వాటి కోసం సిద్ధంగా ఉంటారు. స్టాక్ మార్కెట్ (సరుకుల దుకాణా) పెట్టుబడిదారులు వాటా ధరలు ఎక్కడికి పోతాయో తెలుసుకోవడానికి చట్టవిరుద్ధంగా లక్షలు చెల్లిస్తారు. పెద్ద ఆటలో తమ ప్రత్యర్థులు ఎలా ఆడవచ్చో తెలుసుకోవడానికి క్రీడా జట్లు స్కౌట్‌లను (సమాచారాన్ని సేకరించేవారిని) పంపుతాయి. అయినప్పటికీ, వారు సేకరించిన సమాచారం ఎప్పుడూ రాయంత–దృఢమైనది కాదు, అవునా? మీరు ఖచ్చితంగా మీ జీవితాన్ని, నమ్మకాన్ని దానిపై పెట్టుకోలేరు!

బైబిలులోని రెండు పుస్తకాలైన దానియేలు మరియు ప్రకటన గ్రంథము భవిష్యత్తును ఖచ్చితంగా అంచనా వేయడంలో అద్భుతమైన ట్రాక్ రికార్డులు (దాఖలాలు) కలిగి ఉన్నాయని మీకు తెలుసా? వేల సంవత్సరాల క్రితం వ్రాసినప్పటికీ, వాటి పేజీలు రేపేమి సంభవిస్తుందో అన్నదాని గురించి అద్భుతమైన, వివరణాత్మక అంతర భావాలను మనకు అందిస్తున్నాయి.

దానియేలు గ్రంథములో, పాత నిబంధన ప్రవక్తయైన దానియేలు ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశం యొక్క ఆస్థానంలో ఆసరా కలిగిన గొప్ప సీటులో స్థానాన్ని కలిగి ఉన్నాడు. ప్రకటనలో, యేసు అపొస్తలుడైన యోహాను మధ్యధరా సముద్ర భాగంలో ఒక ద్వీపంలోని చెరసాలలో చతికలబడి రాశాడు. ఎవరికీ ఇంటర్నెట్ సౌకర్యం లేదు, కానీ వారికి అంతకంటే గొప్పది ఏదో ఉంది, అది

విశ్వమును సృష్టించిన దేవునితో సన్నిహిత సంబంధం. మరియు భవిష్యత్తు ఏమి తెస్తుందో ఆయన వారిద్దరికీ చెప్పాడు! ఈ పుస్తకాలు కలిగి ఉన్న ప్రవచనాలు మిమ్మల్ని లౌకికంగా గొప్పగా చేయవు, కానీ అవి ఈ మీ జీవితంలో మీరు మరింత నమ్మకంగా మరియు సురక్షితంగా ముందుకు వెళ్ళడానికి మీకు సహాయపడతాయి.

మీరు తెలుసుకోవలసిన మరో విషయం ఇక్కడ ఉంది : దానియేలు మరియు ప్రకటన గ్రంథములు తోబుట్టువుల వంటివి అవి ఒకదానికొకటి శతాబ్దాల దూరంలో వ్రాయబడినప్పటికీ, అవి దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. వాస్తవానికి, ప్రకటన అనేది రహస్యాలను బయలుపరచే ఒక తాళము అదే విధంగా దానియేలు కూడా. అంత్యకాలం వరకు కొనసాగే భూసంబంధమైన మరియు పరలోకపు సంఘటనల గురించి అవి మాట్లాడుతాయి. రెండూ వింత జంతువులను ఒకే విధంగా వివరిస్తాయి. కాబట్టి వాటి ప్రవచనాత్మక చిహ్నాలు మొదట అర్థం చేసుకోవడం కష్టంగా అనిపించినప్పటికీ, మీరు వాటిని కలిసి పనిచేయడానికి అనుమతించినప్పుడు, మీరు లోక సంబంధమైన మేధావుల కంటే భవిష్యత్తును బాగా తెలుసుకోగలరని మీరు కనుగొంటారు!

## ఈ రెండు అద్భుతమైన గ్రంథాలైన దానియేలు మరియు ప్రకటనను దగ్గరగా చూద్దాం ...

1

## భవిష్యత్తులో రాబోయే సామ్రాజ్యముల పెరుగుదల మరియు పతనము గురించి దానియేలు ముందుగానే ప్రవచించెను – అతడు ప్రవచించినదే పరిపూర్ణముగా నిజమైనది!

క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో, దేవుడు ప్రపంచ సామ్రాజ్యాలను పగలని గొలుసు క్రమంలో దానియేలుకు వెల్లడించాడు, అవి ప్రపంచంలోని విస్తారమైన ప్రాంతాలపై నమ్మశక్యం కాని శక్తిని అధికారాన్ని చెలాయిస్తాయి – అయినప్పటికీ అవి పడిపోతాయి పతనమవుతాయి. ఒక కలలో బబులోను రాజు నెబుకద్నెజరు చూసిన ఒక పెద్ద ప్రతిమ ద్వారా, దానియేలు భవిష్యత్తు గురించి అద్భుతంగా వివరణాత్మక దృశ్యాన్ని వెల్లడించాడు. ఈ విగ్రహం బంగారం, వెండి, ఇత్తడి, ఇనుము మరియు కుమ్మరి బంకమట్టితో తయారు చేయబడింది మరియు ఇవి బబులోను (బంగారం), మాదీయ–పారసీకము (వెండి), గ్రీసు (ఇత్తడి), రోమా (ఇనుము) మరియు ఆధునిక ఐరోపా (కుమ్మరి బంకమట్టి). సంఘటనలు జరగడానికి వందల సంవత్సరాల ముందే దానియేలు గ్రంథంలో ఈ ప్రవచనాలు నిజమయ్యాయని నెరవేరాయని చరిత్ర ధృవీకరిస్తుంది. మీరు దేవుని గ్రంథమును విశ్వసించవచ్చని దీని అర్థం!

ఆశ్చర్యకరంగా, దానియేలు మరియు ప్రకటన గ్రంథములు రెండూ రోమా పతనం నుండి ఉత్పన్నమయ్యి ప్రపంచాన్ని ఆధిపత్యం చేయడానికి ప్రయత్నించే శక్తిని గూర్చి వివరిస్తాయి …

## 2 దానియేలు మరియు యోహాను ప్రపంచమంతటిని ప్రభావితము చేయు మత శక్తిని లేదా అధికారమును బయలుపరచిరి

దానియేలు 7వ అధ్యాయం "చిన్న కొమ్ము"ను పరిచయం చేస్తుంది, ఇది రోమా పతనమై విడిపోయిన తరువాత పైకి లేస్తుంది మరియు రాజకీయ శక్తి ద్వారా ప్రపంచవ్యాప్తంగా మతపరమైన ఆచారాలను నియంత్రించడానికి ప్రయత్నిస్తుంది. ఇది భూమిపై దేవుని స్థానాన్ని కూడా కలిగియున్నట్టు ప్రకటించుకుంటుంది. చిన్న కొమ్ము, **"మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును"** (25వ వచనం).

ప్రకటన 13వ అధ్యాయం ఇదే శక్తిని **"సముద్రములో నుండి పైకి"** వచ్చిన మృగం అని పిలుస్తుంది (1వ వచనం). అవి ఒకే లక్షణాలను కలిగి ఉన్నాయని మనకు తెలుసు, ఎందుకంటే అవి ఒకే లక్షణాలను కలిగి ఉన్నాయి : అది **"దేవుని దూషించుటకును, ... తన నోరు తెరచెను ... పరిశుద్ధులతో యుద్ధము చేయను దానికి అధికారమియ్యబడెను"** (6, 7 వచనాలు).

ఈ అధికార శక్తి నేడు ప్రపంచంలో చురుకుగా పని చేస్తూ ఉందని మరియు లక్షలాది మంది ఇప్పటికే దానితో చేతులు కలిపారని మీకు తెలుసా? మరియు అతి త్వరలో, నిజమైన క్రైస్తవులు తమ విశ్వాసాన్ని విడిచిపెట్టి, సముద్రంలో నుండి పైకి వచ్చిన ఈ మృగంతో చేతులు కలపడానికి నిరంతర ఒత్తిడిని ఎదుర్కొంటారు.

## 3 దానియేలు మరియు ప్రకటన గ్రంథములు సాతానుడికి మరియు యేసుకు మధ్య కొనసాగుతున్న మహా విశ్వ సంఘర్షణను బయలుపరచినవి

భూమి సృష్టించబడటానికి ముందు, పరలోకంలో యుద్ధం జరిగింది. సాతాను మరియు మూడవ వంతు దేవదూతలు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, మంచి మరియు చెడుల మధ్య గొప్ప వివాదాన్ని ప్రారంభించారు – ఈ పోరాటం మన ప్రపంచంపై ఇక్కడ హర్మెగిద్దోనను యుద్ధంతో ముగుస్తుంది.

దానియేలు 8వ అధ్యాయం ఈ సార్వత్రిక సంఘర్షణను వివరంగా చర్చిస్తుంది, చిన్న కొమ్ము చివరికి అతీతమైన శక్తితో పతనమవుతుందని వెల్లడించింది. దానియేలు 9 అప్పుడు చిన్న కొమ్మును అణచివేసే యేసుక్రీస్తు మొదటి రాకడ గురించి అద్భుతమైన వివరణాత్మక ప్రవచనాన్ని అందిస్తుంది.


ప్రకటన 12, 13, 20, మరియు 21 అధ్యాయాలు ఈ యుద్ధాలను వివరంగా వివరిస్తాయి, మన ప్రపంచం నుండి చెడు, పాపం మరియు మరణం యొక్క నిర్మూలనను వర్ణిస్తాయి. ఒక రాయి “చేతి సహాయము లేక” తీయబడినది (దానియేలు 2:34) అది ఈ ప్రపంచ సామ్రాజ్యాలను సూచించే ప్రతిమను తాకి దానిని నాశనం చేస్తుందని దానియేలు వెల్లడించాడు. దేవుని రాజ్యాన్ని సూచించే ఈ రాయి “సర్వ భూతలమంత మహా పర్వతమాయెను” (35వ వచనం) – ఆయన రాజ్యం శాశ్వతంగా నిలుస్తుంది!

## 4 ఆధ్యాత్మిక సంఘర్షణ యేసు తిరిగి వచ్చుటకు మార్గమును సరాళము చేయును

దానియేలు 8లో కనిపించే మంచి మరియు చెడుల మధ్య సంఘర్షణ (ప్రకటన 12–14 అధ్యాయాలలో వివరించబడిన సంఘటనలు) త్వరలో నాటకీయ పరాకాష్టకు వస్తాయి. దేవుడు తన కృపలో ఇంకా నిలబెట్టిన ప్రపంచంపై సాతాను తన కోపాన్ని చిమ్ముతాడు. రక్షింపబడిన మరియు రక్షింపబడని మానవులందరూ ఈ పోరాటాన్ని అనుభవిస్తారు. ఈ సంఘటనలు భయాందోళనలు, యుద్ధం, వ్యాధి, మరణం మరియు విధ్వంసం అవుతాయి, వీటిలో చాలావరకు అకస్మాత్తుగా మరియు అనుకోకుండా దెబ్బతీస్తాయి.

కానీ "దేవుని ఆజ్ఞలను, యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధులు" (ప్రకటన 14:12) విజయవంతులవుతారు. దేవుడు తన ప్రజలను మరచిపోడు. ప్రకటన 22:7లో, "ఇదిగో, నేను త్వరగా వచ్చుచున్నాను" అని యేసు వాగ్దానం చేశాడు. మరియు ఆయన తన ప్రజలను రక్షించడానికి మరియు క్రొత్త మరియు శాశ్వతమైన పరలోకాన్ని స్థాపించడానికి వస్తాడు.

మిత్రమా, దేవుడు రేపటి ముఖ్యాంశాలను వెల్లడించాడు, తద్వారా రాబోయే వాటి కొరకు మీరు సిద్ధంగా ఉండండి. మీ హృదయం సరైన వాటిపై ధ్యానముంచుతున్నాదో లేదో అని నిర్ధారించుకోవలసిన సమయం ఆసన్నమైంది – తద్వారా ఆయన మీ కొరకు మళ్ళీ వస్తాడు!




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

అయిత "సరియైన సమయములో నెరవేరిన బైబిలు ప్రవచన కాలములు" అనే మా స్టడీ గైడ్ పత్రిక దానియేలు గ్రంథములో ఇయ్యబడిన కాల ప్రవచన వర్తమానములను అర్థము చేసుకోవడానికి జీవితమును మార్చివేయు దివ్యదృష్టిని మరియు నేడు నీ కొరకైన సందేశమును మీకందిస్తుంది! మీ ఉచిత ఆన్‌లైన్ డిజిటల్ కాపీని **Time18.AFTV.in** అనే వెబ్‌సైట్ నందు డౌన్‌లోడ్ చేసుకోండి.

---

AMAZING FACTS

India

www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in